02-09-2020 ఉదయము మురళి ఓంశాంతి బాప్‌దాదా మధువనము

## " మధురమైన పిల్లలారా - మీరు ఆత్మిక మార్గదర్శకులు. మీరు అందరికి శాంతిధామానికి, అమరపురానికి దారి తెలపాలి "

**ప్రశ్న:-** పిల్లలైన మీకు ఏ నషా ఉంది? దాని ఆధారముతో, ఏ మాటలు నిశ్చయంగా చెప్తారు ?

**జవాబు:-** పిల్లలైన మీకు - " మేము తండ్రిని స్మృతి చేసి జన్మ-జన్మాంతరాలకు పవిత్రంగా అవుతాము" అనే నషా ఉంది. ఎన్ని విఘ్నాలు వచ్చినా స్వర్గ స్థాపన తప్పకుండా జరుగుతుందని మీరు నిశ్చయంగా చెప్తారు. నూతన ప్రపంచ స్థాపన, పాత ప్రపంచము వినాశనమయ్యే తీరాలి. ఇది తయారు చేయబడిన డ్రామా. ఇందులో సంశయము కలిగే మాటే లేదు.

**ఓంశాంతి.** ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి అర్థం చేయిస్తున్నారు. మనము ఆత్మలమని మీకు తెలుసు. ఇప్పుడు మనము ఆత్మిక మార్గదర్శకులుగా అయ్యాము. మీరు తయారై ఇతరులను కూడా తయారు చేస్తారు. ఈ విషయాలను బాగా ధారణ చెయ్యాలి. మాయా తుఫానులు మరపింపజేస్తాయి. ప్రతి రోజూ ఉదయము, సాయంకాలము ఈ అమూల్య రత్నాలు అమూల్య జీవితము కొరకు ఆత్మిక తండ్రి నుండి లభిస్తున్నాయని విచార సాగర మథనము చేస్తూ ఉండాలి. ఆత్మిక తండ్రి అర్థం చేయిస్తున్నారు - పిల్లలూ, మీరిప్పుడు ఆత్మిక మార్గదర్శకులు లేక పండాలు - మీరు ముక్తిధామానికి దారి చూపిస్తారు. ఇది అమరపురానికి వెళ్ళేందుకు సత్యమైన అమరకథ. అమరపురిలోకి వెళ్ళేందుకు మీరు పవిత్రంగా అవుతున్నారు. అపవిత్ర భ్రష్టాచారి ఆత్మ అమరపురములోకి ఎలా వెళ్తుంది? మనుష్యులు అమరనాథ యాత్రకు వెళ్తారు, స్వర్గాన్ని కూడా అమరనాథపురమని అంటారు. అమరనాథుడు ఒక్కరే ఉండరు. ఆత్మలైన మీరంతా అమరపురానికి వెళ్తున్నారు. అది ఆత్మల పురమైన అమరపురమైన పరంధామము. తర్వాత అమరపురములోకి(స్వర్గములోకి) శరీరముతో పాటు వస్తారు. అచ్చటికి (పరంధామానికి) ఎవరు తీసుకెళ్తారు? పరమపిత పరమాత్మ ఆత్మలందరినీ తీసుకెళ్తారు. దానిని అమరపురమని కూడా అంటారు. కాని సరియైన పేరు శాంతిధామము. అచ్చటికి అందరూ వెళ్ళాల్సిందే. డ్రామాలో రచింపబడింది మారనే మారదు. ఇది బుద్ధిలో బాగా ధారణ చేయండి. మొట్టమొదట స్వయాన్ని ఆత్మగా భావించండి. పరమపిత పరమాత్మ కూడా ఆత్మనే. అయితే వారిని మాత్రమే పరమపిత పరమాత్మ అని అంటారు. వారు మనకు అర్థము చేయిస్తున్నారు. వారొక్కరే జ్ఞాన సాగరులు, పవిత్రతా సాగరులు. ఇప్పుడు పిల్లలను పవిత్రంగా చేసేందుకు శ్రీమతమునిస్తున్నారు - నన్నొక్కరినే స్మృతి చేస్తే మీ జన్మ-జన్మాంతరాల పాపాలు భస్మమైపోతాయి. స్మృతినే యోగమని అంటారు. మీరు పిల్లలు కదా. తండ్రిని స్మృతి చేయాలి. స్మృతి ద్వారానే నావ ఆవలి తీరానికి చేరుతుంది. ఈ విషయ నగరము నుండి మీరు శివనగరములోకి వెళ్ళిపోతారు, మళ్ళీ విష్ణుపురములోకి వస్తారు. మనము అక్కడి కొరకే చదువుతున్నాము, ఇక్కడి కొరకు కాదు. ఇక్కడ ధనము దానము చేస్తే ఇక్కడే రాజులుగా అవుతారు. కొంతమంది పేదలను ఆదుకుంటారు. కొంతమంది ఆసుపత్రులు, సత్రాలు కట్టిస్తారు. కొంతమంది ధనము దానము చేస్తారు. ఉదాహరణానికి సింధ్‌లో మూల్‌చంద్ ఉండేవాడు. అతను పేదల వద్దకు వెళ్ళి ధనము దానము చేసేవాడు. పేదలను చాలా ఆదుకునేవాడు. ఇటువంటి దానులు చాలామంది ఉంటారు. ఉదయమే పిడికెడు బియ్యము పేదలకు దానము చేస్తారు. ఈ రోజులలో చాలా మోసాలు జరుగుతూ ఉన్నాయి. పాత్రనెరిగి దానము చేయాలి. ఆ తెలివి ఎవ్వరికీ లేదు. బయట అడుక్కునేవారు కూర్చొని ఉంటారు. వారికి దానము చేయడం దానము కాదు, ఇది వారికి వ్యాపారము. నిజమైన పేదలకు దానము చేసేవారు మంచి పదవి పొందుతారు.

ఇప్పుడు మీరందరూ ఆత్మిక మార్గదర్శకులు(పండాలు). మీరు ప్రదర్శని లేక మ్యూజియం తెరిస్తే,

దానికి స్వర్గానికి గైడు(పండా) లేక నూతన విశ్వరాజధానికి గైడు అని పేరు పెట్టే అందరికీ తెలుస్తుంది. కాని మనుష్యులు కొంచెం కూడా అర్థము చేసుకోరు. ఇది ముళ్ల అడవి. స్వర్గము పుష్పాల తోట, అక్కడ దేవతలుంటారు. పిల్లలైన మీకు మేము తండ్రిని స్మృతి చేసి జన్మ-జన్మాంతరాలకు పవిత్రమౌతామనే నషా ఉండాలి. ఎన్ని విఘ్నాలు వచ్చినా, స్వర్గ స్థాపన తప్పకుండా జరుగుతుందని మీకు తెలుసు. నూతన ప్రపంచ స్థాపన, పాత ప్రపంచ వినాశనము జరిగే తీరాలి. ఇది తయారు చేయబడిన డ్రామా. ఇందులో సంశయించాల్సిన మాటే లేదు. కొంచెము కూడా సంశయపడరాదు. అందరూ పతితపావన అని అంటారు. ఇంగ్లీషులో కూడా వచ్చి దు:ఖము నుండి ముక్తము చేయమని అంటారు. దు:ఖానికి కారణము పంచ వికారాలు. అది నిర్వికార ప్రపంచము - దానిని సుఖధామమని అంటారు. ఇప్పుడు పిల్లలైన మీరు స్వర్గములోకి వెళ్ళాలి. స్వర్గము పైన ఉందని మనుష్యులు భావిస్తారు. ముక్తిధామము పైన ఉందని వారికి తెలియదు. జీవన్ముక్తి కొరకు ఇక్కడికే రావాల్సి ఉంటుంది. ఈ విషయాలు తండ్రి మీకు అర్థము చేయిస్తున్నారు - వాటిని మీరు బాగా ధారణ చేసుకొని జ్ఞానాన్ని విచార సాగర మథనము చేస్తూ ఉండాలి. విద్యార్థులు కూడా తమ ఇంట్లో ఈ పరీక్ష వ్రాయాలి. ఈ రోజు ఈ పని చేయాలి అని అనుకుంటూ ఉంటారు. అలా పిల్లలైన మీరు కూడా మీ కళ్యాణము కొరకు ఆత్మను సతోప్రధానంగా చేసుకోవాలి. పవిత్రంగా అయి ముక్తిధామానికి వెళ్ళాలి. జ్ఞానము ద్వారా మళ్లీ దేవతలుగా అవుతారు. “మేము బ్యారిస్టరుగా అవుతాము, గవర్నరుగా అవుతాము” అని ఆత్మ అంటుంది కదా. ఆత్మ శరీరము జతలో అలా అవుతుంది. శరీరము నాశనమవుతూనే మళ్లీ నూతనంగా చదవాల్సి వస్తుంది. విశ్వానికి యజమానిగా అయ్యేందుకు ఆత్మనే పురుషార్థము చేస్తుంది. తండ్రి అంటున్నారు - “నేను ఆత్మను” అని పక్కాగా గుర్తుంచుకోండి. దేవతలకిలా చెప్పాల్సిన అవసరముండదు. స్మృతి చేయాల్సిన పని ఉండదు. ఎందుకంటే వారు పావనంగానే ఉంటారు. వారు ప్రాలబ్ధాన్ని అనుభవిస్తూ ఉంటారు. తండ్రిని స్మృతి చేసేందుకు వారు పతితులు కాదు. ఆత్మలైన మీరు పతితంగా ఉన్నారు. కనుక తండ్రిని స్మృతి చేయాలి. వారు స్మృతి చెయ్యాల్సిన అవసరం లేదు. ఇది డ్రామా. ఇందులో ఏ ఒక్క రోజు కూడా ఇంకొక రోజుతో సమానంగా ఉండదు. ఈ డ్రామా నడుస్తూనే ఉంటుంది. ఒక రోజులోని పాత్ర కూడా సెకెండు తర్వాత సెకెండు మారుతూనే ఉంటుంది. అది వెంటనే షూటింగ్ అవుతూనే ఉంటుంది. అందువలన తండ్రి పిల్లలకు చెప్తున్నారు - ఏ మాటలో నిరాశ పడకండి(హార్ట్ ఫెయిల్ అవ్వకండి). ఇవి జ్ఞాన విషయాలు. భలే మీ వృత్తి వ్యాపారాదులు కూడా చేసుకోండి. కాని భవిష్యత్తులో ఉన్నత పదవి పొందేందుకు పూర్తి పురుషార్థము చేయండి. గృహస్థ వ్యవహారంలో కూడా ఉండండి. కుమారీలైతే ఇంకా గృహస్థులుగా అవ్వనే లేదు. గృహస్థులనగా పిల్లా - పాపలుండేవారు. తండ్రి అధర్‌కుమారీలు - కుమారీలు అందరినీ చదివిస్తున్నారు. అధర్ కుమారీలంటే అర్థము కూడా తెలియదు. వారికి అర్ధ శరీరమేమైనా ఉంటుందా? కన్యలనగా పవిత్రంగా ఉండేవారని మీకు తెలుసు, అధర్ కుమారీలనగా అపవిత్రమై తర్వాత పవిత్రంగా అయ్యేవారు. మీ స్మృతి-చిహ్నాలే మందిరంలో నిల్చొని ఉన్నాయి. తండ్రియే పిల్లలైన మీకు అర్థము చేయిస్తున్నారు. తండ్రి మిమ్ములను చదివిస్తున్నారు. ఆత్మలైన మనము మూలవతనాన్ని కూడా తెలుసుకున్నామని ఆ తర్వాత సూర్య వంశీయులు, చంద్ర వంశీయులు రాజ్యమెలా చేస్తారో, క్షత్రియులకు బాణము ఎందుకు గుర్తుగా ఇచ్చారో కూడా పిల్లలైన మీకు తెలుసు. యుద్ధము మొదలైన విషయాలేవీ లేవు. అసురుల మాట కూడా లేదు. అక్కడ దొంగతనమనే మాటే ఉండదు. అక్కడ సీతను ఎత్తుకొనిపోయే రావణుడెవరూ ఉండడు. అందుకే మధురమైన పిల్లలారా! మనము స్వర్గములోకి వెళ్ళేవారమని తండ్రి అర్థం చేయిస్తున్నారు. మనము ముక్తి-జీవన్ముక్తికి దారి చూపేవారమని మీకు తెలుసు. వారు శరీరాలకు పండాలు. మనము ఆత్మలకు దారి చూపే ఆత్మిక పండాలము. వారు కలియుగములోని బ్రాహ్మణులు. మనము పురుషోత్తములుగా అయ్యేందుకు చదువుతున్నాము. మనము

పురుషోత్తమ సంగమ యుగములో ఉన్నాము. బాబా అనేక విధాలుగా అర్థము చేయిస్తూ ఉంటారు. అయినా దేహాభిమానము వలన మర్చిపోతారు. "నేను ఆత్మను, తండ్రికి సంతానాన్ని" అనే నషా ఉండదు. ఎంతెంత స్మృతి చేస్తూ ఉంటారో అంత దేహాభిమానము నశిస్తూ ఉంటుంది. స్వయాన్ని సంభాళన చేసుకుంటూ(రక్షించుకుంటూ) ఉండండి. దేహాభిమానము తొలగిపోయిందా లేదా అని స్వయాన్ని పరిశీలించుకుంటూ ఉండండి. ఇప్పుడు మనము వెళ్ళిపోతున్నాము, మళ్ళీ మనము ఈ విశ్వానికి యజమానులుగా అవుతాము. మనవి హీరో - హీరోయిన్ పాత్రలు. విజయము పొందుకున్నప్పుడు హీరో - హీరోయిన్ అన్న పేరు లభిస్తుంది. మీరు విజయము పొందుతారు. అందుకే మీకు హీరో - హీరోయిన్ అనే పేరు ఈ సమయంలో వస్తుంది. ఇంతకు ముందు మీకు ఆ పేరు లేదు. ఓడిపోయేవారిని హీరో - హీరోయిన్ అని అనరు. ఇప్పుడు మనము వెళ్ళి హీరో-హీరోయిన్‌లుగా అవుతామని పిల్లలైన మీకు తెలుసు. మీది చాలా ఉన్నతోన్నతమైన పాత్ర. గవ్వకు, వజ్రానికి చాలా వ్యత్యాసముంటుంది. ఎవరెంత లక్షాధికారి గాని, కోటీశ్వరులు గాని అంతా వినాశనమైపోతుందని మీకు తెలుసు.

ఆత్మలైన మీరు ధనవంతులుగా అవుతూ ఉంటారు. మిగిలినవారంతా దివాలా తీస్తారు. ఈ విషయాలన్నీ ధారణ చేయాలి, నిశ్చయముండాలి. ఇక్కడ నషా ఎక్కుతుంది. బయటకు వెళ్తూనే నషా దిగిపోతుంది. ఇక్కడి మాటలు ఇక్కడే వదిలేస్తారు. తండ్రి మమ్ములను చదివిస్తున్నారని, ఈ చదువు ద్వారా మనుష్యులైన మేము దేవతలుగా అవుతామని మీ బుద్ధిలో ఉండాలి. ఇందులో కష్టపడే మాటేదీ లేదు. వృత్తి - వ్యాపారాల నుండి కూడా కొంత సమయం తీసుకొని మీరు స్మృతి చేయవచ్చు. ఇది కూడా మీ వ్యాపారమే కదా. శెలవు తీసుకొని బాబాను స్మృతి చేయండి. మీరు అసత్యము చెప్పరు. రోజంతా ఊరకే పోగొట్టుకోరాదు. మనము భవిష్యత్తును గురించి కొంత ఆలోచించాలి. యుక్తులు చాలా ఉన్నాయి. ఎంత వీలైతే అంత సమయము కేటాయించి తండ్రిని స్మృతి చేయండి. శరీర నిర్వహణ కొరకు వ్యాపారము మొదలైనవి కూడా భలే చేయండి. ఈ విశ్వానికి యజమానులుగా అయ్యేందుకు తండ్రి చాలా మంచి సలహానిస్తారు. మీరు కూడా అందరికీ ఈ సలహానిస్తారు. సలహానిచ్చేందుకు మంత్రులుంటారు కదా. మీరు కూడా సలహానిచ్చువారే. అందరికీ ముక్తి - జీవన్ముక్తి ఎలా లభిస్తుందో, ఆ దారిని ఈ జన్మలో చూపుతారు. మానవులు నినాదాలు(స్లోగన్స్) మొదలైనవి వ్రాసి గోడలకు అతికిస్తారు. మీరు "పవిత్రులవ్వండి - రాజయోగులవ్వండి" అని వ్రాస్తారు. కాని ఈ నినాదాలు అర్థము చేసుకోలేరు. ఇప్పుడు మీరు మనకు తండ్రి నుండి వారసత్వము లభిస్తూ ఉందని భావిస్తారు. ముక్తిధామ వారసత్వము కూడా ఉంది. నన్ను మీరు పతితపావనుడని అంటారు. పావనంగా అయ్యేందుకు నేను వచ్చి సలహానిస్తాను. మీరు కూడా సలహానిచ్చువారే. తండ్రి వచ్చి సలహానిచ్చినంత వరకు, శ్రీమతమునిచ్చినంత వరకు ఎవ్వరూ ముక్తిధామానికి వెళ్ళలేరు. శ్రీ అనగా శ్రేష్ఠమైన మతము. శివబాబా ఇచ్చేదే శ్రేష్ఠమైన మతము. శివబాబా నుండి ఆత్మలకు శ్రీమతము లభిస్తుంది. పాపాత్మ, పుణ్యాత్మ అని అంటారు కాని పాప శరీరమని అనరు. ఆత్మయే శరీరంతో పాపం చేస్తుంది. శరీరము లేకుండా ఆత్మ పాపమూ చేయలేదు; పుణ్యమూ చేయలేదు. అందువలన ఎంత సమయము లభిస్తే అంత సమయము విచార సాగర మథనము చేయండి. టైమ్ చాలా ఉంది. టీచర్లు లేక ప్రొఫెసర్లతో కూడా యుక్తిగా ఈ ఆత్మిక చదువు చదివించాలి. దీనితో వారికి కళ్యాణమవుతుంది. పోతే ఈ దేహ సంబంధమైన చదువు ద్వారా ఏం లభిస్తుంది? మనము ఈ చదువు చదివిస్తాము - ఇక కొద్ది రోజులే మిగిలి ఉన్నాయి. వినాశనము మీ ముందే నిల్చొని ఉంది. మనుష్యులకు దారి ఎలా చూపాలి అని లోపల ఉత్సాహము కలుగుతూ ఉంటుంది.

ఒక కన్య ఒక పరీక్ష వ్రాసింది. అందులో గీతా భగవానుని గురించి అడిగారు. గీతా భగవానుడు శివ అని ఆ కన్య జవాబు వ్రాసిందని ఆ కన్యను పరీక్షలో ఫెయిల్ చేశారు. తండ్రి మహిమ వ్రాసినానని ఆ కన్య

అనుకొని గీతాభగవానుడు శివ అని వ్రాసింది. వారు జ్ఞానసాగరులు, ప్రేమసాగరులు. కృష్ణుని ఆత్మ కూడా జ్ఞానము పొందుకుంటూ ఉందని వ్రాస్తే ఫెయిల్ అయ్యింది. నేను ఈ చదువు చదవనని, ఇప్పుడు ఈ ఆత్మిక చదువులో లగ్నమవుతానని తల్లిదండ్రులకు చెప్పింది. కన్య కూడా చాలా ఫస్ట్‌క్లాస్‌గా ఉంటుంది. మొదట నుండి నేను ఇలా వ్రాస్తాను, ఫెయిల్ అవుతానని చెప్పేది కాని సత్యము వ్రాయాలి కదా. పోను పోను ఈ కన్య సత్యమే వ్రాసిందని అర్థము చేసుకుంటారు. ప్రభావము తెలిసినప్పుడు లేక ప్రదర్శనీ(మ్యూజియమ్)కు వారిని పిలిచినప్పుడు ఇది రైటు అని వారి బుద్ధికి తెలుస్తుంది. అనేక మంది మనుష్యులు వచ్చినప్పుడు ఇదేదో క్రొత్త విషయమని, మనుష్యులు వెంటనే అర్థము చేసుకొను విధానము గురించి ఆలోచించాలి. ఎవరో కొంతమంది ఇక్కడకు సంబంధించిన వారు తప్పకుండా అర్థము చేసుకుంటారు. మీరు అందరికీ ఆత్మిక దారిని చూపిస్తారు. అందరూ ఎంతో దు:ఖములో ఉన్నారు. వారి దు:ఖమును ఎలా దూరము చేయాలి, చాలా గొడవలున్నాయి కదా. ఒకరి పై ఒకరికి శత్రుత్వముంటే అంతము చేసుకుంటున్నారు. తండ్రి పిల్లలైన మీకు అన్ని విషయాలు అర్థము చేయిస్తూ ఉన్నారు. పాపం మాతలకేమీ తెలియదు. మేము చదువుకోలేదని అంటారు. చదవకపోవడమే మంచిదని తండ్రి అంటున్నారు. చదివిన వేదశాస్త్రాలన్నీ ఇక్కడ మర్చిపోవాలి. ఇప్పుడు నేను వినిపించేది బాగా వినండి. పరమపిత పరమాత్మ తప్ప ఇతరులెవ్వరూ సద్గతినివ్వలేరని అర్థం చేయించాలి. మనుష్యులకు జ్ఞానమే లేకుంటే సద్గతినెలా ఇస్తారు? సద్గతిదాత అయిన జ్ఞానసాగరులు ఒక్కరే. మనుష్యులు ఇలా చెప్పలేరు. ఇక్కడకు చెందినవారే అర్థము చేసుకునేందుకు ప్రయత్నిస్తారు. ఎవరైనా ఒక్క పెద్ద మనిషి వచ్చినా శబ్ధము చాలా వ్యాపిస్తుంది. పేదవాడైన తులసీదాసు మాట ఎవరూ వినరని గాయనముంది. సేవ చేసేందుకు బాబా చాలా యుక్తులు తెలుపుతూ ఉంటారు. పిల్లలు వాటిని అమలులో పెట్టాలి. మంచిది.

**మధురాతి మధురమైన అపురూపమైన పిల్లలకు మాత - పిత, బాప్‌దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్‌మార్నింగ్**

**ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.**

***ధారణ కొరకు ముఖ్య సారము :-***

1. వ్యాపారాదులు చేసుకుంటూ, భవిష్యత్తులో ఉన్నత పదవి పొందేందుకు, స్మృతిలో ఉండే పురుషార్థము పూర్తిగా చేయాలి. ఈ డ్రామా సెకెండు, సెకెండు మారుతూనే ఉంటుంది. అందువలన ఏ దృశ్యము చూచినా హార్ట్ ఫెయిల్ అవ్వరాదు. 2. ఈ ఆత్మిక చదువు మీరు చదువుకొని ఇతరులను చదివించాలి. అందరికీ కళ్యాణము చేయాలి. అందరికీ పవిత్రంగా అయ్యే సలహాను ఎలా ఇవ్వాలి, అందరికీ ఇంటి దారిని ఎలా చూపాలి అని మీలో ఉత్సాహముండాలి.

## వరదానము :- " డబల్ సేవ ద్వారా అలౌకిక శక్తిని సాక్షాత్కారము చేయించే విశ్వ సేవాధారి భవ "

ఎలాగైతే తండ్రి స్వరూపమే విశ్వ సేవకునిదో, అలా మీరు కూడా తండ్రి సమానం విశ్వ సేవాధారులే. శరీరము ద్వారా స్థూల సేవ చేస్తూ మనసా ద్వారా విశ్వాన్ని పరివర్తన చేసే సేవలో తత్పరులై ఉండండి. ఒకే సమయంలో శరీరము మరియు మనసు రెండిటి ద్వారా సేవ జరగాలి. ఎవరైతే మనసా మరియు కర్మణా రెండిటితో ఒకేసారి జత జతలో సేవ చేస్తారో, వారి ద్వారా ఇతరులకు(వారిని చూసేవారికి) ఇదేదో అలౌకిక శక్తి అని అనుభవం లేక సాక్షాత్కారమవుతుంది. అందువలన ఈ అభ్యాసాన్ని నిరంతరం మరియు సహజంగా (న్యాచురల్‌గా) చేసుకోండి. మనసా సేవ కొరకు విశేషంగా ఏకాగ్రంగా ఉండే అభ్యాసాన్ని పెంచండి.

## స్లోగన్ :- " సర్వుల పట్ల గుణగ్రాహకులుగా అవ్వండి, కాని బ్రహ్మాబాబాను అనుసరించండి. "